**మారిషస్ పర్యటనకు వెళ్లే ముందు ప్రధాన మంత్రి చేసిన ప్రకటన (మార్చి 10, 2025)**

మార్చి 10, 2025

నా స్నేహితుడు, ప్రధానమంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గులాం ఆహ్వానం మేరకు మారిషస్‌లో 57వ జాతీయ దినోత్సవం వేడుకల్లో పాల్గొనడానికి నేను మారిషస్‌కు రెండు రోజుల అధికారిక పర్యటనను ప్రారంభిస్తున్నాను.

హిందూ మహాసముద్రంలో సమీప పొరుగు దేశం అయిన మారిషస్ మనకు కీలక భాగస్వామి మాత్రమే కాకుండా ఆఫ్రికా ఖండానికి ముఖద్వారం కూడా. చారిత్రకంగా, భౌగోళికంగా మరియు సాంస్కృతికంగా ఆ దేశంతో మనకు అనుబంధం ఉంది. ప్రగాఢమైన పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై నమ్మకం మరియు మన వైవిధ్యత మన బలాలు. ప్రజల మధ్య ఉన్న చారిత్రిక మరియు సన్నిహిత సంబంధాలు మనకు గర్వకారణం. గత పది సంవత్సరాలలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలతో మనము గణనీయమైన పురోగతిని సాధించాము.

అన్ని రంగాలలో మన భాగస్వామ్యాన్ని తదుపరి స్థాయికి తీసుకువెళ్లేందుకు మారిషస్ నాయకత్వంతో చర్చించడానికి మరియు మన దేశ ప్రజల ఉన్నతి మరియు శ్రేయస్సు కోసం మన స్నేహాన్ని బలపరచడానికి మరియు మన సాగర్ విజన్‌లో భాగంగా హిందూ మహాసముద్రంలో భద్రత మరియు అభివృద్ధి గురించి చర్చించే అవకాశం కోసం నేను ఎదురుచూస్తున్నాను.

ఈ పర్యటన గత పునాదులపై మరింత అభివృద్ధి చెందుతుంది అని, భారతదేశం మరియు మారిషస్ సంబంధాలలో కొత్త మరియు ప్రకాశవంతమైన అధ్యాయానికి ప్రారంభం అవగలదు అని నాకు నమ్మకం ఉంది.

న్యూఢిల్లీ

మార్చి 10, 2025